**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 01.10.2023** **సమయం: 1905 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.తెలంగాణ లో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ , పసుపు బోర్డ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రదానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.**

**2.సెప్టెంబర్ నెలలో ఒక లక్షా 62 వేల 712 కోట్ల రూపాయలు జీఎస్టీ పన్ను వసూళ్లు అయ్యాయి.**

**3. 2047 నాటికి భాతర్ అభివృద్ధి చెందిన దేశంగా అవడానికి అధునాతమైన ఆయుధాలతో రక్షణ బలగాలను బలోపేతం చేయాల్సి ఉందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.**

**4. ఏసియస్ గేమ్స్ -2023 ఈ రోజు 8వ రోజుకు చేరుకుంది. భారత బృందం ఇప్పటి వరకు 45 పథకాలను సాధించింది.**

పీఎం మహబూబ్ నగర్

-తెలంగాణ లో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ , పసుపు బోర్డ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రదానమంత్రి నరేంద్ర మోడి ప్రకటించారు , అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని Institute of Eminence ga మారుస్తాన్నట్లు ప్రకటించారు.మహబూబ్నగర్ లో ఈ మధ్యాహ్నాము పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబోత్సవాలు శంకుస్థాపనాలు చేస్తూ .. పసుపు బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు అన్ని రకాల సహాయము లాభిస్తుందని అన్నారు . అలాగే

ట్రైబల్ విశ్వ విద్యాలయము ఏర్పాటు కు 900 కోట్ల రూపయలు అందించనున్నట్లు ప్రకటించారు .

బైట్ ..

మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరిగి ఉపాది అవకాశాలు లాభిస్తాయని వీటితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ప్రధాన మంత్రి అన్నారు.food processing mega park గురించి ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి దీని ద్వారా వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు . 13 వెయిల 500 కోట్ల రూపాయల విలువైన ప్రొజెక్టులకు ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. మునీరాబాద్ –మహబూబ్ నగర్ సెక్షన్ లోని జక్ లేర్ – కృషన మధ్య నిర్మించిన రైల్వే ట్రాక్ ను జాతికి అంకితం చేశారు .2 వెయిల 661 కోట్ల రూపాయల తో హస్సన్ – చర్లపల్లి మధ్య HPCL నిర్మించిన LPG పైప్ లైన్ కూడా ప్రారంభించారు కాచిగూడ-రాయచూరు- కాచిగూడ మధ్య నడిచే డెము ట్రెన ను ప్రారంబించారు . సూర్యాపేట- ఖమ్మం మధ్య నిర్మించిన four lane రహధారిని ప్రారంబించారు. హైదరాబాద్ – ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణపట్నం మధ్య నిర్మించే multin product pipe line కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు 6 వయిల 400 కోట్ల రూపాయలతో నిర్మించే పలు రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపనాలు చేశారు.

--ఎం.ఎస్.ఎల్

**PM-PUBLIC MEETING**

-

సంక్షేమ పథకాల పేరుతో రైతులను బీఆర్ ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. మహబూబ్ నగర్ లో జరిగిన పాలమూరు ప్రజాగర్జనలో ఆరోపించారు. తమ స్వ ప్రయోజనాల కోసం రైతుల పథకాలను దుర్వినియోగ పరుస్తుందని విమర్శించారు.

-ఇది రాష్ట్రంలోని రైతులకు కాకుండా దేశంలోని రైతులందరికీ మేలు జరుగుతుందని అన్నారు. సమక్క, సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయంతో గిరిజన ప్రయోజనాలు కాపాడబడతాయని చెప్పారు. ప్రజలకు తనపై నమ్మకం ఉందని, తెలంగాణలోని ప్రజలు మార్పును కోరుతున్నారని అన్నారు.

**బైట్**

ఈ రోజు చేసిన శంకుస్థాపనల వల్ల ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగం మధ్యలో ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా పలుమార్లు ప్రస్తావించడంతో ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. బీఆర్ ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుటుంబ పార్టీలని పేర్కొన్నారు. కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే సామాజిక బాధ్యతతోముందుకెళ్లుతుందని అన్నారు. అంతకుముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తాను ఇచ్చిన హామిలను అమలు చేయలేకపోయారని విమర్శించారు. ప్రధానమంత్రి స్వయంగా ..అభివృద్ధి పనులను ప్రారంభిస్తుంటే..ముఖ్యమంత్రి హాజరుకాకపోవడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎం.ఐ.ఎం పార్టీలు లోపాయికారీ ఒప్పందాలతో పని చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

**--ఎస్.ఎస్.డి**

PM modi-shrama dhaan

-ప్రదాన మంత్రి నరెంద్ర మొడి  ఈ రోజు  దేశ వ్యాప్తంగా నిర్వహించిన శ్రమ ధాన కార్యక్రమము లో కార్యక్రమం లో  పాల్గొన్నారు . ప్రముఖ ఫిట్నెస్ ప్రచార కర్త అంకిత భాయన్ పూరియ  తో కలసి  పాల్గొన్న స్వచ్చత  కర్యక్రమ వీడియో ను ప్రధాన మంత్రి ఈ సందర్భంగా  సోషల్ మీడియా లో షేర్ చేశారు. జాతి పితా మహాత్మ గాంధీ జయంతి సంధర్భంగా ఈ రోజు ఉదయం పది గంటలకు  నిర్వహించిన స్వచ్చత కార్యక్రమం  లో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక గంట పాటు శ్రమదానం చేయాల్సిందిగా  ప్రదహాహ్ని గతము లో ఇచ్చిన పిలుపు - ఏక్ తరీక్ ఏక్  ఘుంట  ఏక సాత్ లో భగంగా ప్రధాన మంత్రి  స్వయంగా స్వచ్చత కార్యక్రమము లో పాల్గొన్నారు . గత మన్ కి బాత్ ప్రసంగములో చెప్పినట్లు గా ఈ రోజు జరిగిన శ్రమధానము  కార్యక్రమం లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బహిరంగ ప్రదేశాలు , రైల్వే ట్రాక్ లు పర్యాటక ప్రదేశాలు , చెరువుల దగ్గర స్వచ్చత శ్రమ ధాన్యము లోం పాల్గొన్నారు, ఈ శ్రమ ధాన్యము కొరకు దేశ వ్యాప్తంగా 40 వెయిల స్థలను ఎంపిక చేశారు . కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్ ,ధర్మేంద్ర ప్రధాన్, జితేంద్ర సింగ్ పూరీ,మీనాక్షి లేఖి, రాజీవ్ చంద్ర శేఖర్, బి బి జే పి జాతీయ అద్యక్షుడు  జగత్ ప్రకాష్ నడ్డా శ్రమ దానము లో  పాల్గొన్నారు  . ఒక లక్ష గృహ సముదాయాల్లో  స్వచ్చత  కార్యక్రమాలు నిర్వహించారు . భారత సైన్యం , నావిక దళం ,వైమానిక దళం ,సి బి ఐ సిబ్బంది కూడా ఇందులో పాల్గొన్నారు.

GST

సెప్టెంబర్ నెలలో గ్రాస్  జి  ఎస్ టి వసూళ్లు ఒక లక్ష 62 వేల 712 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇందులో సి జి ఎస్ టి 29 వేల 818 కోట్ల రూపాయలు , ఎస్ జి ఎస్ టి 37 వేల 657 కోట్ల రు పాయలు ఐ జి ఎస్ టి 83 వేల  623 కోట్ల

రూపాయలు , సెస్ 11 వేల 613 కోట్లు వసూలు ,కాగా ఐ జి ఎస్ టి నుండి 33 వెయిల 736 కోట్ల రూపాయలను CGST కి 27 వేల 578 కోట్ల రూపాయలను SGST కి ప్రభుత్వము కేటాయించినది. సెప్టెంబర్ లో కేంద్రానికి 63 వేల 555 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు 65 వెయిల 235 కోట్ల రూపాయలు లభించాయి . గత ఏడాది తో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబర్ లో జిఎస్టి వృద్ధి 10 శాతము నమోదైంది .

--ఎన్.ఎస్.డి

## RAJNATH - ARMED FORCES

-రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ -2047 నాటికి భాతర్ అభివృద్ధి చెందిన దేశంగా అవడానికి అధునాతమైన ఆయుధాలతో రక్షణ బలగాలను బలోపేతం చేయాల్సి ఉందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యాలను అందుకోవడంలో రక్షణ ఎకౌంట్స్ విభాగం కీలకభూమికను పోషిస్తోందని అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో 276వ వార్షిక దినోత్సవంలో భాగంగా .. రాజ్ నాథ్ సింగ్ పలు డిజిటల్ కార్యక్రమాలను ప్రారంభించారు. వీటిలో సారాంశ్ –బిశ్వాస్, ఈ రక్షా ఆవాస్ లాంటి కార్యక్రమాలున్నాయి. 2023 సంవత్సరానికి ఎక్సలెన్సీ అవార్డులను రాజ్ నాథ్ సింగ్ ఈ సందర్భంగా ప్రధానం చేశారు. ఎకౌంట్స్ డిపాజిట్ ప్రాజెక్టులను అత్యంత శ్రద్ధతో అమలు చేసిన ఆరు బృందాలకు ఈ అవార్డులను బహూకరించారు.

--*ఎన్.ఎస్.డి

## ASIAN GAMES UPDATE (1745 HRS)

-ఏసియన్ గేమ్స్ -2023 ఈ రోజు 8వ రోజుకు చేరుకుంది. భారత బృందం ఇప్పటి

వరకు 45 పథకాలను సాధించింది. అందులో 13 స్వర్ణ, 16 రజత, 16 కాంస్య పతకాలున్నాయి. ఓవరాల్ ర్యాంకింగ్ లో భారత్ 4వ స్థానంలో కొనసాగుతున్నది. పురుషుల షాట్ పుట్ లో తాజిందర్ పాల్ సింగ్ తో 20.36 మీటర్ల విసిరి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్ లో భారత్ కు ఇది -2వ పతకం. ప్రముఖ షూటర్ పురుషుల వ్యక్తిగత ఫైనల్స్ లో చెన్నై 32 పాయింట్లు సాధించి భారత్ కు కాంస్య పతకాన్ని అందించాడు. కాగా అంతకుముందు జరిగిన ఈవెంట్ లో చెన్నై జోరావార్ సింగ్ సంధు, పృధ్విరాజ్ తొండైమాన్ లు ట్రాప్ ఈవెంట్ లో 361 పాయింట్లు సాధించి.. స్వర్ణ పతకాన్ని గెల్చుకున్నారు. ఉమెన్స్ ట్రాప్ సేల్స్ ఈవెంట్ లో భారత్ రజత పతకాన్ని సాధించింది. కాగా...షూటింగ్ పోటీల్లో భారత ప్రాతినిధ్యం ఈ రోజు ముగిసింది. ఒక షూటింగ్ లోనే భారత్ కు 22 పతకాలు లభించాయి. కాగా.. 50 కేజీల బాక్సింగ్ సెమీ ఫైనల్స్ లో భారత్ కు చెందిన నిఖత్ జరీన్ థాయిలాండ్ కు చెందిన చుతామత్ రక్ సాట్ చేతిలో పరాజయం పొందారు. చివరి వరకు గట్టిపోటీ నిచ్చిన జరీన్ ..ఓడిపోయినప్పటికీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. గోల్ఫ్ లో మహిళల వ్యక్తిగత పోటీల్లో ఆదితి అశోక్ కు రజత పతకం లభించింది. భారత బాక్సర్ 57 కిలోల విభాగంలో పర్వీన్ కూడా ఉజ్బెకిస్తాన్ కు చెందిన సితోరా టుర్డీ బెకోవాపై 5-0 పాయింట్లతో క్వార్టర్ ఫైనల్స్ లో గెలుపొందారు. మహిళల కాయాక్ సింగిల్ 500 మీటర్ల విభాగంలో సోనియా దేవి పై రెమ్ బామ్ సెమీ ఫైనల్స్ లో విజయం సాధించి ఫైనల్స్ ల్లోకి దూసుకెళ్లారు.

--ఎన్.ఎస్.డి